తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :21 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం జులై 16, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

## భారత్‌లో టెస్లా

ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
-ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్



2లో

## ముగిసిన శుభాంశు రోదసీయాత్ర


### క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
### ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు



**కాలిఫోర్నియా, జూలై15(తెలుగువెలుగు) :** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మిగతా2లో...

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



2లో

## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

**జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి**
**దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి**
**ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై15(తెలుగువెలుగు) :** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. మిగతాది 2లో...

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు
కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి
పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు




2లో

## అమిత్ షాతో భేటీ

**ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు**
**ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి**

**ఢిల్లీ: 15(తెలుగువెలుగు) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొం టున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. చంద్ర బాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. మిగతాది 2లో...



## ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

**- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,జూలై15(తెలుగువెలుగు) :** ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించ వచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం మిగతాది 2లో...

## తెలంగాణకు అన్యాయం జరగదు

☛బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి ☛కేంద్ర హోంమంత్రి బండి సంజయ్





**కరీంనగర్,జూలై15(తెలుగు వెలుగు):** తెలంగాణకు కేందప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిలేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. మిగతాది 2లో...



2లో

## గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు



2లో

### ఆర్డినెన్స్ ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి: ఆర్. కృష్ణయ్య

## ఫోన్ ట్యాపింగ్ కేసు

**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు**



**హైదరాబాద్,జూలై15(తెలుగువెలుగు) :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది.??ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ మిగతాది 2లో...

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

**ముంబై,జూలై15(తెలుగువెలుగు) :** టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్)





'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

### - మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు - కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి - పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు





**హైదరాబాద్,జూలై15(తెలుగువెలుగు) :** హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు-చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళు_న్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

# గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు



**పెద్దపల్లి,జూలై15(తెలుగువెలుగు) :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఇద్దరు నేతలు పోలీసులకు లొంగిపోయారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఈ వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒకరు తెలంగాణ రాష్ట్ర కమిటీ- సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న కాగా, మరొకరు బస్తర్ ఏరియా కమిటీ- కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అంకూభాయ్. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా మావోయిస్టు ఉద్య మంలో క్రియాశీలంగా పాల్గొంటూ అజ్ఞాత జీవితం గడిపారు. ముఖ్యంగా లచ్చన్న మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలోని పారుపల్లి గ్రామానికి చెందినవారు.పార్టీ లోపలున్న అనేక విభేదాలు, ఆరోగ్య సమస్యలు, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒడిదుడుకుల జీవితాన్ని కొనసాగించడం కష్టంగా మారటంతో ఈ నేతలు రహస్య అజెండాను విడిచి ప్రభుత్వానికి లొంగిపోయినట్లు- తెలుస్తోం ది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరపున లచ్చన్నకు రూ.20 లక్షలు, అంకూభాయ్‌కు రూ.5 లక్షలు నగదుగా బహుమతిగా అందజేశారు. వీరి లొంగింపు మావోయిస్టు ఉద్యమానికి మరో తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు. లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం, భద్రతతో పాటు- జీవనోపాధి కల్పనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ విధానాల ప్రకారం ఈ దంపతుల పునర్వాస పక్రియ చేపడతామని తెలిపారు. ఈ లొంగింపు ఘటనతో మావోయిస్టు ఉద్యమ బలహీ నపడుతున్న సంకేతాలే తెలుస్తున్నాయి. అటు పోలీసుల వ్యూహాత్మక చర్య లు, ఇటు ప్రభుత్వ పునరావాస పథకాలు ప్రభావితం చేస్తున్నట్లు- నిపుణుల అభిప్రాయం.

# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీ వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ముందు నడిచిందన్నారు.

# తెలంగాణకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు- తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

# ఆర్డినెన్స్ ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి: ఆర్. కృష్ణయ్య



**హైదరాబాద్,జూలై15(తెలుగువెలుగు) :** స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్‌ల అమలుపై ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే గవర్నర్ ఆమోదం పొంది కాలయాపనకు ఆస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్‌ల ఆర్డినెన్స్ అమలు, న్యాయపరమైన అంశాలపై మంగళవారం కాచిగూడలోని ఓ హెూటల్‌లో బిసి సంక్షేమ సంఘం, అడ్వకేట్ జెఎసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రిజర్వేషన్ల పెంపుకు సంబంధించి పంచాయతీరాజ్ చట్టం -2018లోని సెక్షన్ 285(ఎ)లో పలు సవరణలు చేస్తూ ఫైలును రూపొందించారని, దాన్ని ఏక్షణమైనా గవర్నర్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని, గవర్నర్ ఆమోదిస్తే వెంటనే ఆర్డినెన్స్ జారీ అవుతుందని కృష్ణయ్య తెలిపారు.

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

(మొదటి పేజి తరువాయి)

మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# బల్క్ డ్రగ్స్‌రాజధానిగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

### - ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్ - రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



**హైదరాబాద్,జూలై15(తెలుగువెలుగు) :** రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించు కోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు.గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినం దుకు ముఖ్యమంత్రి కేంద్రనికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం,
16 జులై 2025



## వర్షాకాలంలో వడగాల్పులు - ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):**గత పది రోజులుగా మే నెలలో వీచినట్లు వడగాలులు వీచడంతో తూ.గో జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం 11 నుండి గాలి వేడిగా రావడంతో ప్రయాణికులు తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. దశాబ్ద కాలంలో ఎప్పుడూ జూలై నెలలో ఇంత తీవ్ర ఎండలు చూడలేదని ఉదయం 11 దాటితే ఎండు, వేడి గాలి తట్టుకోలేక పోతున్నామంటున్నారు.మే నెలలో 11 దాటితే రోడ్లన్నీ నిర్మానిష్యంగా ఉన్నట్టు జూలైలో ఉండటం విశేషం.ఈ ఏడాది జూన్ లో వర్షాలు కురిసినప్పటికీ ఆ తర్వాత వాన దేవుడు కనికరించలేదని,కనిపించలేదంటూ ప్రజలు వాన దేవుడు కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.వాన దేవుడు రావాలి వాతావరణం చల్లబడాలని ఆశగా అందరు ఎదురు చూస్తున్నారు.

## అమ్మవారికి బోనాల ఊరేగింపు



**సదాశివపేట జూలై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట పి ఎస్ ఎం ఎల్ కాలనీలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీలోని మహిళలు అమ్మవారికి బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లి మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బోనాల ఊరేగింపు ఆటపాటలతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి పాటలతో బోనాలు కనుల పండగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎం ఎల్ కాలనీ మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధి దారుకు సి.ఎం.ఆర్ చెక్కు అందజేత



**తెలుగు వెలుగు ప్రతినిధి, (ఏర్గట్ల మండలం)** నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారు శివరాత్రి రమ్య ఇటీవల అనారోగ్యం కారణంగా కార్పొరేట్ దవాఖాన లో వైద్యం చేయించుకోని సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు మంజూరి కోసం దరఖాస్తు చేసుకోగా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ రెడ్డి రూ. 20 వేల చెక్కు మంజూరి చేయించారాని ఆయనకు లబ్ధిదారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తొర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మహేష్, మండల యువజన నాయకులు దానం గంగమోహన్, కుంద శేఖర్, సుమన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కౌడ పెద్ద బూమేష్, తొర్తి గ్రామ యువజన అధ్యక్షులు అద్వాల గంగాధర్,జంబూక శెంకర్, మదం సురేష్, పల్లపు గంగాధర్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రవ్వ అనసూయ భౌతిక దేహానికి నివాళులర్పించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట జులై 15:** రామన్నపేటలోని వెల్లంకి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ ఆకస్మికంగా మరణించగా వారి భౌతికకాయాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులుచిరుమర్తిసందర్శించిపూలమాల వేసి నివాళులర్పించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించి నిజాయితీ చాటుకోవాలి



**సదాశివపేట జూలై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట నుండి టౌన్ మండల నాయకులుబీసీల మహా ధర్నాకు తరలి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు.సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ అన్న ఆదేశాల మేరకు సదాశివపేట మండలంలోని ముఖ్య నాయకులు బీసీ మహాధర్నాను విజయవంతం చేయడానికి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా సదాశివపేట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు చేసే విషయంలో రేవంత్ రెడ్డి ఆడుతున్న కొత్త నాటకాన్ని బిసి మేధావులు బిసి కులాల వారందరూ గ్రహించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని బీసీలను మభ్యపెట్టడం మానుకోవాలని పార్లమెంటులో రాహుల్ గాంధీ చేత ఒత్తిడి చేసి బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించి నిజాయితీ చాటుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల అంజనేయులు మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎక్స్ ఎంపీటీసీ పెద్ద గొల్ల సత్యనారాయణ మరియు ఎంపీటీసీ సంతోష్ మరియు మాజీ ఎంపిటిసి శివకుమార్ మండల సీనియర్ నాయకులు యాద గౌడ్ మరియు రైతు సమన్వయ కమిటీ రాజు గౌడ్ మరియు మాజీ గ్రామ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గడ్డమీది సత్యనారాయణ మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ , మాజీ గౌర్రె కాపరుల సంఘం డైరెక్టర్ నగేష్, బాపూజీ , సంతోష్ గౌడ్, విద్యార్థి విభాగం మండల జనరల్ సెక్రెటరీ అక్షయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు







**సదాశివపేట జూలై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటలోని రజక సంఘం ఆధ్వర్యంలో పంచలింగాల హనుమాన్ సమక్షంలో బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. 108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి, యువత యువకులు డప్పు మేళాల మధ్యన పోతురాజుల ఆటలతో అమ్మవారి పాటలతో చిందులు వేస్తూ ఘనంగా ఊరేగింపును ప్రారంభించడం జరిగింది. రజకకేరి పెద్దమ్మ మందిరం నుండి దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కమిషనర్ ఉమా, మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, పట్లలో గోవర్ధన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ మల్లేశం ఈ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది , మహిళలు, యువకులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ సి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

**తెలుగు వెలుగు ప్రతినిధి, (ఏర్గట్ల మండలం)..** నిజామాబాద్ జిల్లాఏ ర్గట్ల మండలంలోని భట్టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐ హెచ్ సి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని రక్షిత రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో దగ్గు, జలుబు, తెమడ,బిపి,షుగర్, రక్త పరీక్షలు నిర్వహించినట్లు, దీనితోపాటు పలువురికి ఎక్రేలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం పలువురికి ఉచిత మందులను పంపిణీ చేసి ఆరోగ్యం పట్ల పలు సలహాలు సూచనలు ఇచ్చినట్లు అమ్మి అన్నారు. ఈ కార్యక్రమంలో టి డి సూపర్వైజర్ గౌసోద్దిన్, మెడికల్ ఐ సి టి సి కౌన్సిలర్ శివ,ఎల్ టి కిరణ్ గౌడ్ , ఏఎన్ఎంలు రాజహంస,ఆస్మా, హెల్త్ అసిస్టెంట్ చాట్ల పండరి, గుండా మోహన్,పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, ఆశ వర్కర్లు,జిపి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## 108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా బోనాల ఊరేగింపు...



**సదాశివపేట జూలై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** గొల్ల కేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు.సదాశివపేటలోని గొల్ల కేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉదయింపును ఘనంగా నిర్వహించారు. 108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా నిర్వహించి దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కమిషనర్ ఉమా, మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, పట్టణ పద్మశాలి గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, చిల్వర్ రవి, గొల్ల కేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జర్ ఆంజనేయులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్, కార్యదర్శి చింత శేఖర్, కార్యవర్గ సభ్యులు వెంకటాపురం నాగేష్, ఉపాధ్యక్షులు నర్సింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి

- మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
- మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా జులై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** మహిళా శిశు సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అవగాహన పెంచుతూ సౌండ్ లైబ్రరీ వంటి వినూత్న కార్యక్రమాలపై సమీక్ష, అలాగే సఖి కేంద్రం ద్వారా మహిళల హక్కుల పరిరక్షణ, జిల్లా మహిళా సాధికారత ద్వారా జరుగుతున్న కార్యక్రమ సేవలు, నైతిక, న్యాయ సహాయ సేవలపై కార్యాచరణ ప్రణాళికలను పునః సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ ద్వారా పూర్వ ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవల అమలును సమీక్షించారు. అలాగే, మిషన్ వాత్సల్య పథకం ద్వారా పిల్లలకు ఇవ్వబడే స్పాన్సర్‌షిప్స్, దత్తత, బాలసదనాలు, శిశు రక్షణ కేంద్రాల నిర్వహణపై వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య ... మాట్లాడుతూ జిల్లా మహిళ సాధికారత, సఖి కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతంగా చేయాలని సూచించారు .మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని తెలిపారు . అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహారం, విద్య, ఆరోగ్య పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు . దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓలు చంద్రకళ, జయరామ్, ప్రియాంక, అంజమ్మ, సుజాత, డీసీపీఓ రత్నం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

- పదవి విరమణ పొందిన ఎస్ఐలు షేక్ షాబుద్దీన్, కే.మల్లయ్య లను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా జూలై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** జూన్ 30న పదవి విరమణ పొందిన షేక్ షాబుద్దీన్, కే.మల్లయ్య ఎస్ఐ లను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జూన్ 30 నిర్వహించవలసిన ఈ వీడ్కోలు సమావేశం సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా ఈ రోజు నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు. షేక్ షాబుద్దీన్ (1983), కే.మల్లయ్య (1984) లో జిల్లా పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్స్ గా నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాదారణ విధులతో పాటు, క్రైమ్ డ్యూటీ లను నిర్వహించడం జరిగింది. ఎన్నో విపత్కర పరిస్థితులలో తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ సర్వీస్ లో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతులు పొందడం జరిగింది అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం వారి కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, వర్టికల్ డిఎస్పీ శ్రీనివాస రావ్, ఆర్.ఐ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్ట బద్ధత కల్పించాలి




తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం ) ఏ ర్గట్ల మండలంబీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి చట్టబద్ధతగా అమలు చేయాలని ఏర్గట్ల మండలానికి చెందిన బీసీ నాయకులు ఎనుగందుల రాజ పూర్ణనందం, జక్కని మధుసూదన్ అన్నారు. ఈనెల 15వ తేదీన హైదరాబాదులో నిర్వహించిన బీసీల మహా ధర్నా కార్యక్రమానికి ఏర్గట్ల మండలం నుండి బీసీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2023 ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీ 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమాలు చేసి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని లేకపోతే తెలంగాణలోని బీసీ బిడ్డలందరూ తమకు ఇచ్చిన హామీ 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం భారీ ఎత్తున ఆందోళన చేపడుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా అమలు కాని హామీలు ఇచ్చి, తప్పుడు ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చి బీసీ ప్రజలను మోసం చేశారని బిసి లను మోసం చేస్తే సహించబోమని స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి చట్టబద్ధత కల్పించాలని అన్నారు. బి సి లకు అన్యాయం చేయడానికి ఆర్డినెన్స్ తీసుకొచ్చి మోసం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పన్నాగం పన్నుతున్నారని దీన్ని తెలంగాణలోని ప్రతి ఒక్కరు గమనించి తిప్పి కొట్టాలని 42 శాతం రిజర్వేషన్ సాధించేదాకా ఉద్యమం కొనసాగించాలని వారు అన్నారు. హైదరాబాదులోని బీసీల మహాధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో లోలపు అశోక్, భూషణ వేణి గంగాధర్ యాదవ్, ఏసాల నరసారెడ్డి,చిలుక కిషన్,బాబురావు,తదితరులు,ఉన్నారు.

# జర్నలిస్టు లేకుంటే పార్టీలు లేవు..నాయకుడు లేడు...

- దాడుల సంస్కృతి మంచిది కాదు..
- మీరే చట్టాలను గౌరవించకుంటే ఎలా..
- ప్రభుత్వం కఠినంగా స్పందించాలి..
- కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినబాక ప్రభాకర్



జర్నలిస్టులు లేకుంటే పార్టీలు వెలుగులోకి రావు.. జర్నలిస్టులు లేకుంటే నాయకులు పుట్టరు.. అలాంటి జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు సమంజసమని షాద్ నగర్ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పినపాక ప్రభాకర్ ప్రశ్నించారు. జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనలో స్థానిక టీఎన్జీవో నాయకుడు శ్రీహరితో కలిసి మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వ్యతిరేక వార్తలు రాస్తే చట్టపరంగా వెళ్లాలి.. లేదా పత్రిక పరంగా ఖండించాలి.. అంతే తప్ప అప్రజాస్వామికంగా దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇలాంటి చర్యలను సహించ కూడదని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాలు రాసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ప్రజాసంఘాల ద్వారా అండగా ఉంటామని, వారి తరఫున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేపీ వాహనంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని కానీ జర్నలిస్టులు శాశ్వతం అని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనాలను సహించబోమని నిందితులు ఎవరైనా చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# జీరోను హీరోను చేసేది మీడియా..

- అలాంటి మీడియాపై దాడులా..
- దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలి..
- కృష్ణ, మహేష్ ప్రజా సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఖాదర్ గోరి




రాజకీయ నాయకులైనా, సినిమా కళాకారులైనా వారిని జీరో నుంచి హీరో స్థాయికి చేర్చేది మీడియా మాత్రమే నని, అలాంటి మీడియాపై దాడులు పిరికిపంద చర్య అని కృష్ణ ,మహేష్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి అన్నారు. జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో ఇంటికి వెళ్లి కేపీని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మీడియాపై దాడులు సర్వసాధారణంగా మారాయని, ఇది ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన చర్య అని పేర్కొన్నారు. మీడియా లేకపోతే ఎవరికీ గుర్తింపు ఉండదని, ఇలాంటి కష్ట సమయంలో మీడియాకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి దాడులపై ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు వెంటనే నిందితులను గుర్తించి చర్యలు చేపట్టాలని కోరారు. సందర్భంగా దాడి జరిగిన ప్రదేశాన్ని వాహనాన్ని ఆయన పరిశీలించారు.

# తెలంగాణలో మీడియాపై దాడులు మంచి సంస్కృతి కాదు..

- జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి బాధాకరం
- పోలీసులు ఇలాంటి ఆగడాలను అరికట్టాలి
- టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు






మీడియా స్వేచ్ఛను హరించేలా.. ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా కొందరు దిగజారడం సరైనది కాదని, కొందరు మీడియాకు స్వేచ లేకుండా చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపీ) వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో మంగళవారం ఆయన కెపి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్లవారి బానిసత్వం వద్దని స్వరాజ్యం తెచ్చుకున్నాక మనిషి పట్ల మనిషికి గౌరవం ఉండేదని, తప్పు చేయకూడదు అనే భయం ఉండేదని రాష్ట్రం కలిసి ఉన్నప్పుడు కూడా ఎంతో కొంత ఇలాంటి పరిస్థితి ఉందని అన్నారు. కానీ తెలంగాణ తెచ్చుకున్నాక స్వరాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరగడం దురదృష్టకరమన్నారు. రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం తపించడం, పత్రికలలో, టీవీలలో కనిపించడం కాకుండా ఆయా సంస్థల పరిరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. అలాగే దూకుడుగా ముందుకు వెళ్లే నేతలను, కార్యకర్తలను క్రమశిక్షణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మధ్యకాలంలో ఏబీఎన్, మహా టీవీ, హెచ్ఎంటీవీ కి సంబంధించిన వ్యక్తుల మీద దాడులు జరిగాయని, క్యూ న్యూస్ తీన్మార్ మల్లన్న కార్యాలయం పైన కూడా దాడి జరగడం దురదృష్టం కాగా తాజాగా ఇక్కడ జర్నలిస్టు కేపీ వాహనాన్ని ధ్వంసం చేయడం జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నిదర్శనం అన్నారు. ధైర్యం ఉంటే ముందుకు వచ్చి కొట్లాడాలి తప్ప వాహనాలను, వస్తువులను, ఆస్తులను ధ్వంసం చేయడం సరైన చర్య కాదన్నారు. పోలీసులు కేవలం గణేష్ చవితి, రంజాన్ లాంటి సందర్భాలలో వచ్చి శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి చేయి దులుపుపోకుండా తరచూ జనాలలో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేయాలన్నారు. నేరాలను నిరోధించేందుకు కేవలం సీసీ కెమెరాలు పైన మాత్రమే ఆధారపడడం సరికాదన్నారు. పోలీసులు ఇలాంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టి మీడియాకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బాదేపల్లి సిద్ధార్థ ఏజాజ్ (అడ్డు), జంగారి రవి, ఖాదర్ గోరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు రాస్తే దాడుల..

- జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
- జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడిని తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కట్ట వెంకటేష్ గౌడ్
- పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



పాత్రికేయులు తమ అక్షరాల ద్వారా నిజాలను వెలుగులోకి తెస్తూ వార్తలు రాశారని సంస్థలపై, వ్యక్తులపై, వాహనాలపై దాడులు చేస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు అంటూ షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కిషన్ నగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్ట వెంకటేష్ గౌడ్ ధ్వజమెత్తారు,పట్టణంలోని రైతు కాలనీలో గల షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజా పాషా (కేపీ) వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కట్ట వెంకటేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారుసందర్భంగా పత్రికలు, సోషల్ మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమైన వార్తలను క్షణాలలో వెలుగులోకి తీసుకువస్తూ స్థానికంగా కూడా ఎప్పటికప్పుడు ఇక్కడి కార్యక్రమాలను వెలుగులోకి తెస్తున్న కెపి సొంత వాహనంపై కొంతమంది దుండగులు దాడికి పాల్పడడం దారుణం అన్నారు. దీనిపై పోలీసులు కచ్చితంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలి అని కట్ట వెంకటేష్ గౌడ్ కోరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మహా న్యూస్ ఛానల్ సంస్థ పై దాడి, క్యూ న్యూస్ సంస్థ పై దాడి, ఇప్పుడు షాద్ నగర్ లో కేపీ వాహనంపై దాడులు ఇలాంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్య విలువలను దిగజారిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడ్డా సహించేది లేదని హెచ్చరించారుదీనిపై ప్రభుత్వం కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు

# మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం



షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో హార్ట్ ఫుల్ నెస్ రామచంద్ర మిషన్ (కన్హా శాంతివనం) చేగుర్ ఆధ్వర్యంలో 3 రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందరికీ ధ్యానం (మీ ఇంట్లోనే కూర్చుని మీరు ధ్యానం చేసుకోవచ్చు) ధ్యానం వలన కలిగే భౌతిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి వివరిస్తూ..మనస్సును క్రమబంధం చేసి, మానసిక నిశ్చలత, ప్రశాంతత తేలిక ధనము అనుభూతి చెందుతారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగి, మెరుగైన ఆరోగ్యాన్ని పొందుతారు. అసహనం, అసంతృప్తి, భయము ఆందోళన తొలగిపోతాయి. ఆనందకరమైన జీవితాన్ని పొంది, హాయిగా నిద్రిస్తారు. మీలో ఆత్మవిశ్వాసం పెంపొంది మీ వ్యక్తిగత ప్రతిభ, సామర్థ్యాలు వృద్ధి చెందుతాయి. మీ దినచర్యకు భంగం కలగకుండా, ఎటువంటి నియమనిబంధనలు లేకుండా మీ ఇంటిలోనే కూర్చుని ప్రతిరోజు అరగంటసేపు హాయిగా ధ్యానం చేసుకోవచ్చు. ప్రాణాహుతి ప్రసారంతో కూడిన ధ్యాన పద్ధతి చేసుకోవచ్చునని నిర్వాహకులు మురళీకృష్ణ, అజయ్, చంద్ర, సురేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



నిజాన్ని నిర్భయంగా రాసే కలాన్ని బెదిరించడం మీ వివేకం మీ పిరికిపందల చర్య రాత్రిపూట కారు అద్దాలను పగలగొట్టడం ఈ విధమైన చర్యలు మంచి పరిమాణాలు కావని లంబాడి హక్కుల పోరాట సమితి భావిస్తూ ఉన్నది. ఏది ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని పరిష్కరించుకోవాలి తప్ప ఈ విధంగా దొంగ చాటుగా వచ్చి కారు అద్దాలను పగలగొట్టి భయభ్రాంతులకు గురి చేయడం మంచి చర్య కాదని నిధితులు ఎవరైనా ఏ పార్టీ వారైనా పోలీసులు కట్టిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నాను. – ఇట్లు.... మూడవత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి

# షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా (కెపి )కారు అద్దాలు పగలగొట్టటం ఆస్తులు ధ్వంసం చేయడం పిరికి చర్య

- టిఎంఆర్పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగ పాగ జంగయ్య

ఏదైనా ఇబ్బంది ఉంటే విమర్శలు చేయాలి లేక ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలి లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేయాలి కానీ ఇలా ఆస్తులను కారు అద్దాలను ధ్వంసం చేయడం సైరైన పద్ధతి కాదనిషాద్ నగర్ పోలీస్ శాఖ వారు సమగ్ర విచారణ జరిపి కారు అద్దాలను ఆస్తులను ధ్వంసం చేసిన నిందితులను తక్షణమే గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలనిటీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్ చేశారుఈ సందర్భంగా సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడు ఈ సమాజంలో ప్రజలకు



ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలబడి ప్రభుత్వాలు మంచిగా చేస్తే మంచిగానే లేదా ఏదైనా ప్రజలకు ఇబ్బంది చేస్తే ఇది మంచిది కాదని ఎప్పటికప్పుడు సమాజానికి తెలియపరుస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులపై ఆస్తులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఏవైనా సమస్యలు ఉంటే సోషల్ మీడియా ద్వారా లేదా మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడి ఆస్తులను ధ్వంసం చేయడం మంచిపద్ధతి అలా మానుకోవాలి షాద్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టులందరికీ TMRPS మద్దతు ఎప్పుడూ ఉంటుందని సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్

# ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్లు వెంటనే పెంచాలి





**● ఆగస్టు 13న లక్షలాది మందితో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి**

**● పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 15 తెలుగు వెలుగు:** వృద్ధులు వితంతువులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళల సభలో, వికలాంగుల పెన్షన్ 6000 కు, వృద్ధులు వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచాలని కండరాల బలహీనత తో బాధపడుతున్న వారికి పదిహేను వేలు పెంచాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు ఆగస్టు 13న హైదరాబాద్ నగరంలో జరగబోయే మహాధర్నను విజయవంతం చేసుకోవడంలో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి కళ్యాణ మండపంలో సన్నహాక సదస్సు కు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకంటే ముందు వికలాంగుల పెన్షన్ను 6000 పెంచుతామని, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 పెంచుతామని, కండరాలతో బాధపడుతున్న వారికి పదిహేను వేల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 20 నెలలు గడిచిన బడ్జెట్ లేదని, నిధులు లేవని,సాకులు చెబుతూ తప్పించుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎవరికి అవసరం లేని అందాల పోటీ నిర్వహించడానికి నిధులు ఉంటాయి ఇతర కార్యక్రమాలకు నిధులు ఉంటాయి కానీ చేయిత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా మూడు నాలుగు సంవత్సరాల నుండి భర్తలు చనిపోయిన వితంతువులకు వృద్ధులకు కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఇంకను దాటవేస్తుందనీఅన్నారు. దాదాపుగా వారికి ఇవ్వాల్సిన 20వేల కోట్ల రూపాయలు విలువ చేసే పెన్షన్లను ఇవ్వకుండా తప్పించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న సందర్భంగా ఎంఆర్పిఎస్ కచ్చితంగా వారందరినీ కూడగట్టుకొని ఆగస్టు 13న లక్షలాది మందితో మహా ధర్నా ప్రదర్శనను నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి అర్హులందరికీ పెన్షన్ సాధించి పెడతామని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు .గతంలో బియ్యం పథకం కోసం నాలుగు కిలోల నుండి ప్రతి మనిషికి ఆరు కిలోలు వచ్చే విధంగా ఉద్యమించిన ఘనత ఎమ్మార్పీఎస్ ది అని, గతంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్స్ ఉద్యమించి పెంచినవే అని గుర్తు చేస్తూ కచ్చితంగా చేయూత పెన్షన్ల పెంపుదల కొత్త పెన్షన్లు మూడు సంవత్సరాలు నుంచి పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, జిల్లా ఇన్చార్జి ప్రశాంత్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్, చేయూత పెన్షన్ల జిల్లా కమిటీ అధ్యక్షురాలు మంజుల,మహిళా నాయకురాలు పద్మమ్మ పుష్ప, సునీత ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జంగయ్య బి వెంకటయ్య రాజు గౌడ్ సుభాని జనార్ధన్ జర్నమ్మ మల్లికార్జున్ మంజుల పుష్ప రాణి తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్, హెల్త్ కేర్ హబ్‌గా మారుస్తా...

**● అందోల్ నియోజకవర్గంలో పలు పాఠశాలలు కళాశాలలు పరిశీలించిన మంత్రి**

**● అందోల్ జోగిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**





**సంగారెడ్డి జిల్లా జూలై 15 తెలుగు వెలుగు ప్రతినిధి:** అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్ హబ్ , హెల్త్ కేర్ హబ్ గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ... అందోల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు . అన్నిరంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాల ను మంత్రి సందర్శించారు. ఈ పాఠశాలలో సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ బ్లాక్, విద్యార్థుల కోసం అందిస్తున్న భోజన మెనూ మొదలైన వసతులను సమీక్షించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారిసమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.నేడు ప్రభుత్వ పాఠశాలలు , ప్రైవేటు స్కూళ్లకంటే మెరుగైన మౌలిక వసతులతో ముందున్నాయి. విద్యార్థులు క్వాలిటీవిద్యనూ,పోషకాహారాన్నీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాక, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను అందించేందుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ఫెసిలిటీలు, కంప్యూటర్ విద్య, సైంటిఫిక్ ల్యాబ్స్ వంటివి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి వివరించారు.అనంతరం ఆందోల్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర వసతుల మంత్రి స్వయంగా పరిశీలించారు. సామాజిక అవసరాలను తీర్చేలా నర్సింగ్ విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించి, మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ఈ పాలిటెక్నిక్ కాలేజీ కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. పర్యటనలో భాగంగా నాందేడ్ జాతీయ రహదారి నుండి జోగిపేట-ఆందోల్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులు పరిశీలించారు. అందోల్ ఫ్లైఓవర్ నుండి జోగిపేట పట్టణానికి చేరుకునే ప్రధాన మార్గంగా అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు అందించనుందన్నారు . రోడ్డు విస్తరణతో ఆర్థిక కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుంది. అందుకే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి , అని మంత్రి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలఅధికారులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అనేక ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, పెదపూడి):** స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 లో భాగంగా రీసెర్చ్ ఇన్వెస్టిగేషన్ సెంట్రల్ టీం విజిట్ సభ్యులు నేతి సుమ, డిప్యూటీ ఎంపీడీవో ఇంచార్జ్ ఎం శ్రీనివాసరావు పెదపూడి మండలం గొల్లల మామిడాడ పరిధిలోని అనేక కార్యాలయంలో తనిఖీ నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్, అంగన్వాడి సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, చెత్త నుండి సంపద కేంద్రంతో పాటు పారిశుధ్య నిర్వహణ, తాగునీటి నిర్వహణ తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనక నాగేంద్ర కుమార్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అనపర్తిలో డెంగ్యూ మాసోత్సవాలు




**తెలుగు - వెలుగు, తూ. గో జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి సచివాలయం-4 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నందు డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంలో డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు చెప్పి ఇంటి ఆవరణ ఎదుట నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని చెత్త, టైర్లు, ఎండిన కొబ్బరి బొండాలు, పూల కుండీల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, నీటి కుండీలపై మూత ఉండాలని, రుబ్బురోలు,సంధికళ్లు నీరు ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఇంటి సన్ షేడ్ల పైన నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. ఎస్ సి వి లక్ష్మి సిహెచ్.ఓ బి నిర్మల ఎంపీహెచ్ఏ.వై డేవిడ్, టి అనురాధ కె. మనీ వి. రాజకుమారి, జై నీలిమ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలకు అండగా ఉంటా..

**- దైద రవీందర్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**రామన్నపేట జూలై 15:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం రామేశ్వర్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

## వెల్లంకి గ్రామాన్ని సందర్శించిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ బృందం



**రామన్నపేట జూలై 15:** రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామ పంచాయతీని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ అధికార బృందం మంగళవారం సందర్శించింది.వెల్లంకి గ్రామ పంచాయతీలో గల పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డు,శ్మశాన వాటిక, గ్రంధాలయం,ఇతర అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా గ్రామాన్ని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడిఓ, ఏ.పి.ఓ, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఇతర అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇన్చార్జీ ఎంపిడిఓ వెంకటేశ్వర్లు



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 15:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పింతు భీమ్ ను నిర్మించుకొని మట్టి నింపితే ఒక లక్ష వరకు లబ్ధిదారుల అకౌంట్లో పడుతుం దని తెలిపారు. ప్రతి శుక్రవారం పింతు భీమ్ లెవెల్ నిర్మిం చుకున్న లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి క్యాప్చర్ చేయడం జరుగుతుంది. సోమవారం ఏఈ క్యాప్చర్ చేస్తే ఒక లక్ష రూ.లు అకౌంట్ లో పడతాయని తెలియజేయడం జరిగిం ది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా “సత్తి బుల్లి రెడ్డి”



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** సత్తి బుల్లి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నాలుగు దశాబ్దాలకు పైగా సేవలు అందించారని దివంగత మాజీ ఎమ్మెల్యే రామారెడ్డి (చిన్నబ్బాయి) మార్గదర్శకములో విశేష సేవలు అందించారని తూ.గో .జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టికే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గా పార్టీ సీనియర్ నాయకుడు సత్తి బుల్లి రెడ్డి ని నియమిస్తూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పంపిన నియామక పత్రాన్ని విశ్వేశ్వర రెడ్డి అందజేశారు. అనంతరం బుల్లి రెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలకు వివరించి తద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి గతంలో బుల్లి రెడ్డి అందించిన సేవలకు గుర్తుగా ఈ పదవి లభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమం నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడియార్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు జెటి రామారావు, కొల్లి చిన్న, కె.వి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నిజం రాస్తే నేరమా.. మరి ఇంత ఘోరమా..

**జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడిని ఖండించిన కాంగ్రెస్..**

**ఇది ప్రజాస్వామ్య విరుద్ధమన్న మహమ్మద్ అలీ ఖాన్ బాబర్..**

**జర్నలిస్టులపై దాడికి ప్రతి దాడులు తప్పవన్న పి. రఘు**

**పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



పాత్రికేయులు తమ అక్షరాల ద్వారా నిజాలను వెలుగులోకి తెస్తే నేరమా.. వార్తలు రాశారని సంస్థలపై, వ్యక్తులపై, వాహనాలపై దాడులు చేస్తున్నారు.. మరి ఇంత ఘోరమా.. అంటూ షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. పట్టణంలోని రైతు కాలనీలో గల సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజా పాషా (కేపీ) వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో ఆయన ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కేపీని పరామర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ పత్రికలు, సోషల్ మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమైన వార్తలను క్షణాలలో వెలుగులోకి తీసుకువస్తూ స్థానికంగా కూడా ఎప్పటికప్పుడు ఇక్కడి కార్యక్రమాలను వెలుగులోకి తెస్తున్న కెపి సొంత వాహనంపై కొంతమంది దుండగులు దాడికి పాల్పడడం దారుణం అన్నారు. దీనిపై పోలీసులు కచ్చితంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మహా న్యూస్ ఛానల్ సంస్థ పై దాడి, క్యూ న్యూస్ సంస్థ పై దాడి, ఇప్పుడు కేపీ వాహనంపై దాడులు ఇలాంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్య విలువలను దిగజారిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడ్డా సహించేది లేదని హెచ్చరించారు. దీనిపై ప్రభుత్వం కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.



**దాడికి ప్రతి దాడులే: పి.రఘు** పాత్రికేయులపై ఎవరు దాడులకు పాల్పడిన ప్రతిదాడులు తప్పవని గిరిజన, ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పాత్రికేయులపై దాడులు రాష్ట్రవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. పార్కింగ్లో అన్ని వాహనాలు ఉండగా కేవలం జర్నలిస్టు కేపీని టార్గెట్ చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారని స్పష్టమవుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సైతం ఎలాంటి దాడులు లేకుండా పోరాటాల ద్వారా సమస్యను సాధించుకున్న చరిత్ర మనకు ఉందని అన్నారు. విలేకరులు వాస్తవాలు రాయకూడదు అనడం సరికాదని, ప్రజాస్వామ్య దేశంలో హక్కులను గౌరవిస్తూ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అన్నదమ్ముల్లా జీవిస్తున్న తెలంగాణలో రాయలసీమ సంస్కృతిని తీసుకు వస్తున్నారని ఆరోపించారు. పోలీసులు దీన్ని సీరియస్ గా తీసుకొని కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. జర్నలిస్ట్ కేపీకి అండగా ఉన్నామని చిల్లర మొక్కలు దాడికి పాల్పడితే సహించబమని హెచ్చరించారు. మాజీ పురపాలక చైర్మన్ అగ్గనూరు విశ్వం మాట్లాడుతూ విలేకరులు వార్తలు రాస్తే దానికి సమాధానం చెప్పాల్సింది పోయి ఇలా దాడులు చేయడం ఎక్కడి సంప్రదాయమని ప్రశ్నించారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

**కేపీకి హాని చేసేందుకే – విశ్వం** జర్నలిస్టు కెపి పై దాడి చేసినందుకే ఈ కుట్ర జరిగినట్టు తమ అనుమానాలు ఉన్నాయని షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూర్ విశ్వం స్పష్టం చేశారు. అర్ధరాత్రి జరిగిన ఈ ధ్వంస రచనలో కె.పి కనిపించకుండా పోయేసరికి అతని వాహనంపై కొందరు కసి తీర్చుకున్నారని ఇది అర్థమవుతుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో మంచివి కావాలని భౌతిక దాడులు అందరూ ప్రారంభిస్తే పరిస్థితి వేరే లాగా ఉంటుందని విశ్వం హెచ్చరించారు.

**జర్నలిస్టుల జోలికి వస్తే ఖబర్దార్ – అందే మోహన్** జర్నలిస్టుల జోలికి ఎవరు వచ్చినా యువజన కాంగ్రెస్ ఊరుకోదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ హెచ్చరించారు. జర్నలిస్టు కేపీని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారూ. ఇలాంటి సంఘటనలను ఎవరు ఉపేక్షించబోరని పేర్కొన్నారు. తమ్ము ధైర్యం ఉంటే ముందరికి రావాలని ఇలా వెనుక చాటు పిరికిపంద చర్యలు చేయడం మంచి లక్షణం కాదని సమాజం ఇవన్నీ చూస్తుందని పేర్కొన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని మరోసారి ఈ పునరావృతమైతే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. జర్నలిస్ట్ కేపీని కలిసి పరామర్శించిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, సోలిపూర్ రాజేష్, కుమార్ గౌడ్, సయ్యద్ ఖదీర్, మార్గం రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధోసమైన వాహనాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

# సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టెన్త్ క్లాస్ ప్రభుత్వ విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

- బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తారా? లేదా?
- 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం.
- అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుంది.
- బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తాం.
- తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరిస్తాం.
- 12 శాతమున్న ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా?
- 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటి?
- బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే.
- అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తాం.
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సూచన.
- రాజకీయాలకు అతీతంగా బనకచర్ల విషయంలో సీఎంకు అండగా ఉంటామని వెల్లడి.











**రాజన్న సిరిసిల్ల జిల్లా,జూలై15:** బీసీల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తున్నాం. 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నం. బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేంద్ర ప్రభుత్వం రేపు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం కాబోతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరుతున్నా. కేంద్రానికి అన్ని రాష్ట్రాలూ సమానమే. ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదు. ఇప్పటికే కేంద్రం ఈ విషయాన్ని స్పష్టంగా ప్రకటించాలి. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా సమష్టిగా క్రుషి చేద్దాం. ఈ విషయంలో రాష్ట్ర వాదనను సీఎంల మీటింగ్ లో రేవంత్ రెడ్డి గట్టిగా విన్పించాలి. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. ప్రభుత్వం వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోంది. అవాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తోంది. కొన్ని బీసీ సంఘాలు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. వైఎస్ హయాంలో ముస్లింలను బీసీల్లో చేర్చి 4 శాతం రిజర్వేషన్లను అమలు చేసింది. ఆ టైంలోనే బీసీ సంఘాలు అడ్డుకుని ఉంటే బీసీలకు అన్యాయం జరిగేది కాదు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఇప్పుడు 10 శాతం ఇస్తామంటున్నారు. ఇది దారుణం.వాస్తవానికి బీసీ జనాభా రాష్ట్రంలో 51 శాతం ఉంది. సమగ్ర కుటుంబ సర్వేలోనే ఈ విషయాన్ని తేల్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించారు. అంటే బీసీల సంఖ్యను 5 శాతం తగ్గించేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు అమలు చేస్తున్నారు. తద్వారా బీసీలకు దక్కే రిజర్వేషన్లు 32 శాతమే. మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అదనంగా ఇస్తున్న రిజర్వేషన్లు 5 శాతమే. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. అట్లాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అందులో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉంటే... కాంగ్రెస్ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ముస్లింలకు ఇకపై వందకు వంద శాతం రిజర్వేషన్లు పొందబోతున్నారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరగబోతోంది. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం. అయినా ఆర్డినెన్స్ తీసుకువస్తామని చెప్పడం దుర్మార్గం. ముస్లింలకు వందకు వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ వర్గాలకు ఎందుకు రిజర్వేషన్లు ఎందుకు కల్పించరు? తక్షణమే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. 42కు 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం తెలిపే బాధ్యతను మేం తీసుకుంటాం. లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదు. బీసీ సంఘాల నాయకు లారా... మీ దురాలోచనను, మీ రాజకీయాలను పక్కనపెట్టి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడాలని కోరుతున్నా. గుండెపై చేయి వేసుకుని వాస్తవాలు మాట్లాడాలని కోరుతున్నా. కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 16 జులై 2025


# ఫేస్బుక్ కామెంట్స్ పై అన్వేష్ రెడ్డి అరెస్ట్

● రాయచోటి అర్బన్ సిఐ వెంకట చలపతి



**రాయచోటి టౌన్ జులై 15:-** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై ఫేస్ బుక్ లో వీడియోలకు అభ్యంతకరమైన కామెంట్ పెట్టిన హైదరాబాద్ కు చెందిన ఎరమాల అన్వేష్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ సీఐ వెంకటచలపతి వెల్లడించారు. ఈ నెల 12న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వీడియో పై అభ్యంతకరమైన కామెంట్ పోస్ట్ చేసినట్లు అయన పిఎ రామచంద్ర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఇతనితో పాటు ఎవ్వరైనా ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని వారు పేర్కొన్నారు. వ్యక్తులు, రాజకీయ నాయకులు,వారి కుటుంబాలను టార్గెట్ చేసి అసభ్యకరమైన ఎటువంటి మాధ్యమాలలో పోస్ట్ చేసిన వారి చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు . అరెస్ట్ చేసిన అన్వేష్ రెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి నట్లు అర్బన్ సీఐ వెంకటా చలపతి తెలియజేశారు..

# నేడు శ్రీశ్రీశ్రీ దుర్గా స్వామీజీ 95వ జన్మదిన వేడుకలు




**రామాపురం జులై 15:-** పరిపూర్ణ అవతారుడు పరబ్రహ్మస్వరూపుడు దత్త స్వరూపుడు పరమాత్ముడైన శ్రీశ్రీశ్రీ సద్గురు దర్గా స్వామీజీ 95వ జన్మదిన వేడుకలను రామాపురం మండలం నీలకంఠ రావు పేట గ్రామం లోని దర్బారు సాయి నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీ సత్యమయ్య స్వామి శంకరయ్య స్వాములు తెలిపారు ఈ కార్యక్రమానికి భక్త జనులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను ఆశీర్వాదాన్ని పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొనాలని వారు తెలిపారు

# బిదినంచెర్లలో డెంగ్యూ మాసోత్సవం: జిల్లా మలేరియా అధికారి మనోరమ



**సింహాద్రిపురం జులై 15:-** సింహాద్రిపురం మండలం పరిధిలోని బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కడప జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు , ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో దోమ కాటు వల్ల సంభవించే వ్యాధులు – ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా వంటి వ్యాధులపై అవగాహన కల్పించడమైనది.ఈ సందర్భంగా “ఫ్రైడే – డ్రైడే” కార్యక్రమ ప్రాధాన్యతను, ప్రతి శుక్రవారం ఇంటింటా నిల్వ నీటిని తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను నిరోధించగలమన్న సందేశాన్ని తెలియజేశారు. అదేవిధంగా వెక్టర్ కంట్రోల్ (దోమల నియంత్రణ)లో ఉపయోగించే పద్ధతుల గురించి, ఆరోగ్య కార్యకర్తలకు తగిన సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, పి.హెచ్.ఎన్. పద్మావతమ్మ యం.ఎల్.హెచ్.పి లు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# మైనర్ బాలిక మృతదేహం లభించిన ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



**జమ్మలమడుగు జులై 15:-** జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని గండికోట వద్ద ఓ మైనర్ బాలిక మృతదేహం లభ్యమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.బాలిక మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పోలీసులు జమ్మలమడుగు ప్రభుత్వ అస్పత్రి కి తరలించారు.అనంతరం జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడుతూ సోమవారం ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బాలిక మిస్సింగ్ కేసు నమోదయిందని, పోలీసుల గాలింపు లో మృత దేహం ఇక్కడ లభించిందని తెలిపారు. మృతి కి గల కారణాలు తెలియరాలేదని, విచారణలో వెల్లడి కావాల్సి ఉందన్నారు. జిల్లా ఎస్పీ వెంట జమ్మలమడుగు, ప్రొద్దుటూరు డి.ఎస్పీలు వెంకటేశ్వర రావు, పి. భావన, ట్రైనీ డి.ఎస్పీ భవాని, జమ్మలమడుగు అర్బన్ సి.ఐ లింగప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే కార్యక్రమం



**బొమ్మనహాల్ జులై 15:-** మండల పరిధిలోని,స్థానిక, కేజీబీవీ, కళాశాలలో, ప్రిన్సిపల్ కమలమ్మ, ఆధ్వర్యంలో,వరల్డ్ యూత్ స్కిల్స్ డే,కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారులు, మల్లికార్జున,వీరన్న,హాజరు కావడం జరిగింది,మంగళవారం రోజున,వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా,కళాశాలలో చదువుతున్న,విద్యార్థులకు, కాంపిటీషన్ పోటీలు,కుట్లు అల్లికలు,కుట్టు మిషను కటింగు, పిల్లలు డ్రాయింగ్,స్పీచ్,వంటి పోటీలు, నిర్వహించారు,ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది విద్యార్థులకు, మండల విద్యాశాఖ అధికారులు, మల్లికార్జున,వీరన్న,ప్రిన్సిపల్,కమలమ్మ,చేతుల మీదుగా, విద్యార్థులకు,బహుమతులు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు,

# పేదరికాన్ని రూపుమాపేందుకే పి4

● జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్

● త్వరలో గ్రామ, వార్డు సభల నిర్వహణ

**కడప జూలై 15 :-** రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ప్లాన్లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో పి4 సర్వే నిర్వహణపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో పి24 నిర్వహణపై రాష్ట్ర సమగ్ర టీమ్ ప్రతినిధి సాయి సాత్విక్ పవర్ పాయింట్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను తయారు చేసేందుకు గ్రామ వార్డు సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభల నిర్వహణకు 17వ తేదీ లోపు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి.. ఈ నెల 18 నుండి ఆగస్టు 5వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించి మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఈనెల 17, 18వ తేదీల్లోరాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ – పి 4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 17 నుండి ఆగస్టు 5 లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సర్వేలో ప్రతి రోజు కీ పర్ఫార్మెన్స్ ఇండికెటర్ నివేదికను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని ఇంచార్జి కలెక్టర్



అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సీపీవో హజరతయ్య, డిఆర్డీఏ, డ్వామా పీడీలు రాజ్యాలక్ష్మి, ఆది శేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిపిఓ ఏవో ఖాదర్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అణచివేస్తే అడ్రస్ లేకుండా పోతారు

● సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

**కడప రూరల్ జూలై 15:-** దళితులపై దాడులు, అణచివేత, ఊరు బహిష్కరణ అంటే కార్యకలాపాలకు పాల్పడితే చరిత్రలో అడ్రస్ లేకుండా పోతారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ తెలిపారు.జులై 15 నుండి ‘దళిత ఐక్య వేదిక” జిల్లా అధ్యక్షులు ఎన్.నారాయణ జిల్లాలోని దళితుల భూముల భూకబ్జాలకు వ్యతిరేకంగా చేస్తున్న “రిలే నిరాహారదీక్షల”శిబిరాన్ని భారత కమ్యూనిస్టుపార్టి (మార్క్సిస్ట్) కడపజిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సందర్శించి తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కడపజిల్లాలోని 36 మండలాలలో దళితుల భూముల కబ్జా, వివక్షత, గ్రామ బహిష్కరణలు, దాడులు, హక్కుల హరణ ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత బహుజన వర్గాల బాధితులు ఒంటరి పోరాటాలు చేస్తున్నారని, వారికి మనోధైర్యాన్ని కల్పించే సంఘీభావ పోరాటాలు సమాజంలో రావాల్సిన అవసరం ఉందన్నారు. దళిత జనుల బాధాతప్తరిత జీవితాలు వింటే దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారీ వర్గాల అణిచివేతతో గ్రామాల్లో మానవత్వం నిర్వీర్యం అవుతోందని ఆరోపించారు. కులతత్వం గుమ్మాల ముందు గజ్జకట్టి ఆడుతూ పెను ప్రమాదంగా విస్తరిస్తోందన్నారు. దళిత చైతన్యానికి వర్గ దృక్పథం



కలిగిస్తేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సామాజిక న్యాయ పోరాటాలు “కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం” ఆధ్వర్యంలో ప్రారంభిస్తామన్నారు. పేదలపై కపట ప్రేమ కురిపిస్తున్న పాలక ప్రభుత్వాల గుట్టు రట్టుచేయాలని పిలుపునిచ్చారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు ఏవైనా, పరోక్షంగా ప్రభుత్వాలే గ్రామాల్లో దోపిడి, పీడనను, దౌర్జన్యాన్ని ప్రోత్సహించి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. గ్రామీణ ఆధిపత్య వర్గాలతో ప్రభుత్వాలు రాజీపడి పాలిస్తున్నాయని ఆరోపించారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య మాట్లాడుతూ.. కలెక్టర్ ఆఫీసుకు కూత వేటు దూరంలో కడప మండలంలోని పాతకడప దళితులకు 5 దశాబ్దాల క్రిందట నాటిప్రభుత్వం సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇస్తే, స్థానిక గ్రామీణ ధనిక పెత్తందారి వర్గాలు తమపరం చేసుకుని, నకిలీ రికార్డులు సృష్టించి, వెంచర్లువేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కోట్ల రూపాయలు అర్జిస్తున్నారని, దళితుల భూములు కాపాడడంలో పాలక ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ.. కాశినాయన మండలం మూలపల్లె గ్రామంలో దళితుల భూములు ఆక్రమించుకొని అనుభవించుకుంటున్నారని ప్రశ్నించి, పై అధికారులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరిస్తున్నారని, అధికారులుకూడా చూసి చూడనట్టుగా వెళుతూ బాధితులపైనే బలప్రయోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రౌడీయిజంతో అన్యాక్రాంతం చేసుకున్న దళితుల భూములు దళితులకే తిరిగి ఇప్పించి, రక్షణ కల్పించాలని వారు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. వారితో పాటు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి డబ్ల్యు.రాము., కె.వి.పి.ఎస్. జిల్లా నాయకులు జితేంద్ర., దళిత నాయకులు జార్జి,ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మునెయ్య, బి సి.సంఘం జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు.

# సుపరిపాలన అంటే ఎంటో తొలి ఏడాదిలో చూపించాం

● ఆలమూరులో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు జులై 15:-** సుపరిపాలన అంటే ఏంటో తొలి ఏడాదిలోనే చూపించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ, పూల వర్షంతో గ్రామంలోకి స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఎవరికైనా పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అన్ని చోట్ల ప్రజలు తమకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు అందుతున్నాయన్నారు. అయితే గ్రామంలో కొందరు భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90శాతంకి పైగా నెరవేర్చామని.. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తారన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడులోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం మౌళిక వసతుల కల్పన కూడా లేదన్నారు. తొలి ఏడాదిలోనే రోడ్లు, డ్రైనేజీలు రికార్డు స్థాయిలో నిర్మించామన్నారు. ఇంకా కొన్ని చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని.. వాటిని కూడా త్వరలోనే చేపడుతామన్నారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన వినాశనం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని.. అలాగే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు, కూలీల ఆకలి తీరుస్తున్నారన్నారు. మరోవైపు ఆలమూరు పంచాయతీలో నిన్నటి వరకు సాంకేతిక కారణాలతో సుపరిపాలన కార్యక్రమం అనుకున్నంత ముందుకు సాగలేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య పరిష్కారమైందని.. దీనిపై కేఎస్ఎస్ లు, బూత్ ఇన్ ఛార్జిలు, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జిలు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. నాలుగు రోజుల్లో వందశాతం పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్ లలో 60నుంచి 90శాతం పూర్తి చేశారన్నారు. ఇలాగే నియోజకవర్గ వ్యాప్తంగా వేగవంతం చేయాలన్నారు. పార్టీ ఇచ్చిన లక్షాన్ని మరో వారం రోజుల్లో చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

## సీఎం రిలీఫ్ చెక్కును అందజేసిన అజ్జుగుట్టు రఘునాథరెడ్డి



**వేంపల్లి జులై 15:-** పులివెందుల టీడీపీ కార్యా లయంలో వేంపల్లి మండలం అమ్మవారిపల్లి గ్రామంలో ఇటీ వల అనారోగ్యంతో వై.నాగిరెడ్డి చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరు అయ్యిన 6 లక్షల రూ.ల చెక్కును అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అందజేశారు

## అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలి

### - రేణిగుంట పోలీసులకు ఫిర్యాదు



**రేణిగుంట జులై 15:-** జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసు పై కోట చంద్రబాబు దంపతులు చేసిన దుష్ప్రచారాలను నిజ నిర్ధారణ కాకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని తెదేపా నాయకులు రేణిగుంట డిఎస్పీకి పిర్యాదు చేశారు. వారు చేస్తున్న వ్యాఖ్యలపై 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలను పలు మాధ్యమాల ద్వారా సోషల్ మీడియాలో ప్రజరింపజేసి వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రచారం చేసిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని రేణిగుంట టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు రేణిగుంట డిఎస్పి కి ఫిర్యాదు చేయడం జరిగింది మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, తెదేపా సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల సెక్రెటరీ సిటీ సుబ్రహ్మణ్యం, క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాదం, భాస్కర్ యాదవ్, నాదముని రెడ్డి, నాగేశ్వరరావు, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరణ



**వేంపల్లి జులై 15:-** బాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లను మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేంపల్లి జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి లు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం దాటిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. రైతులకు ఒక్క రూపాయి కూడా అందించిన పాపా న పోలేదని అన్నదాత సుఖీభవ పేరుతో రైతులను మోసం చేస్తు న్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి ఇచ్చిన తర్వాత ఏ ఒక్క అభివృద్ధి పని చేయడం లేదని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని మేము చేశామని చెప్పు కుంటూ పబ్బం గడుపుతున్నారన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని మహిళలను ఉచిత బస్సు పేరుతో మోసం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి వాస్తవాలను తెలియజేయాలన్నారు పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## అంతటి వేమన్న మృతి చాలా బాధాకరం

**రామన్నపేట జులై 15:** రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి రమేష్ గౌడ్ సోదరుడు అంతటి వేమన్న గౌడ్ ఆకస్మికంగా మరణించగా వారి భౌతికకాయాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

## రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామాపురం జులై 15:-** రామాపురం మండలం రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నూతన కమిటీ సమావేశం వేశారు ఈ కమిటీకి అధ్యక్షులుగా నవీన్ కుమార్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా చెన్నూరి అన్నయ్య ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ భాష ఉపాధ్యక్షుడుగా సయ్యద్ అన్వర్ సహాయ కార్యదర్శిగా నాగయ్య కమిటీ ఎన్నుకోవడం జరిగిందనీ ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల గురించి వారితో తెలియజేశారు అన్నమయ్య జిల్లా అన్ని జిల్లాల కంటే కూడా ఎనుకబడిన జిల్లా ఏదన్నా ఉన్నదా అంటే ఒక అన్నమయ్య జిల్లా అని చెప్పుకోవలసిన విషయం ఉంది దాదాపుగా రవి సీజన్లో పెట్టిన పంటలు ప్రతి ఒక్క పంట కూడా దిగుబడి రాక ఆర్థిక ఇబ్బందుల వలన తగిన గిట్టుబాటు ధర లేక ఘోరంగా విఫలం అయ్యారు రైతులు మనం రైతు సంఘం గా కూటమి ప్రభుత్వానికి ఒకటే తెలియజేస్తున్నాం ఖరీఫ్ సీజను కూడా దాదాపుగా రెండు నెలలు అయింది ఇంతవరకు ఈ జిల్లాలో ఎక్కడెకనే వర్షం పడడం లేదు అరకురా వడ్లు తీసుకుపోయి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు ఈ కర్రీప్ సీజన్ కూడా ఇబ్బంది పడే అవకాశం ఎక్కువగా ఉంది ఇప్పటికైనా రైతులకు ఏ సహాయసహారాలు అందించాలని ప్రభుత్వం ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఈ నెలలో రైతు అకౌంట్లకు జమ చేసి నష్టపోయిన ప్రతి ఒక్క పంటకు కూడా నష్టపరిహారం అందజేసి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ 90 శాతంతో విత్తనాలు కానీ వెరువులు కానీ మందులు కానీ ప్రతి ఒక్కటి కూడా రైతులకు అందే విధంగా ప్రభుత్వం సహాయసహారాలు అందించాలని మేము రైతు సంఘం గా కూటమి ప్రభుత్వానికి మరొకసారి తెలియజేస్తున్నాం అన్నారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ 600 కోట్ల బకాయిలు విడుదలపై బోగి వినోద్ హర్షం



**మంగళగిరి జూలై 15: -** రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి పెండింగ్‌లో ఉన్న బకాయిల్లో రూ. 600 కోట్లను విద్యాశాఖ మంత్రి నారా ప్రత్యేక చొరవతో కూటమి ప్రభుత్వం విడుదల చేయడంపై మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బోగి వినోద్ హర్షం వ్యక్తం చేశారు. ఫీజు రియయి బుర్స్ుమెయిట్ నిుధులు మిుదుుదల చేుయుుడయిపై అటు కళాుశాలుులు, ఇటు మిుద్యాుర్థుులు హర్షం వ్యుక్తం చేుస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరానికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మంత్రి నారా లోకేష్ అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. బకాయిల కుప్ప పెట్టి బాధ్యరాహిత్యంగా జగన్ రెడ్డి వ్యవహరించారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి గద్దె దిగే నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు , పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ రూ.450 కోట్లు బకాయిలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం నేరుగా కళాశాలలకు ఫీజులు చెల్లించే విధానాన్ని మార్చేసి తల్లుల ఖాతాలో వేసే విధానాన్ని తెచ్చి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద తల్లులకు భారీగా అప్పులు మిగిల్చారన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అరకొర ముద్దపెట్టి.. కడుపు నింపేశామన్నట్లు ప్రచారం చేసుకుని వసతి దీవెనను గాలిలో కలిపేశారని విమర్శించారు. 2014-2019 టీడీపీ 5 ఏళ్లల్లో 4,923 మంది విద్యార్థులను విదేశాలకు పంపితే జగన్ రెడ్డి పంపింది కేవలం 116 మందిని మాత్రమే అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కావ డంతో ప్రైవేట్ కళాశాలలు ఊపిరి పీల్చుకున్నాయన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకున్న నిర్ణయ ంతో విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని బోగి వినోద్ అన్నారు.

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల జులై 15:-** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16 వ తేదీ సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభించారు. అష్టదళ పాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు.ఈవో శ్యామల రావు.అదనపు ఈవో వెంకయ్య చౌదరి,భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజంపేటలో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**రాజంపేట జూలై 15:-** రాజంపేట పట్టణం మన్నూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉంటున్న అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం వెంకటపల్లి తాండాకు చెందిన మెకానిక్ మోటర్ మెకానిక్ బాద్షా బాల్చా జయపాల్ నాయక్ (19) సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రేమించిన యువతి ఫోన్లో మాట్లాడకపోవడంతో కలత చెంది ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉచితంగా విద్యాసామగ్రి పంపిణీ




**రాయచోటి జులై 15:-** లైన్స్ క్లబ్ ఆఫ్ టౌన్ రాయచోటి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం ఉచితంగా విద్యాసామగ్రి పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ లు తెలిపారు వీరబల్లి మండల కేంద్రంలో ఉండే మోడల్ ప్రైమరీ స్కూల్ లో వీరబల్లి వాస్తవ్యులు నాగరాజ ఆర్థిక సహాయంతో పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు.అనంతరం దాత వీరబల్లి వాస్తవ్యులు నాగరాజ మాట్లాడుతూ నా సొంత ఊరిలో నేను చదువుకున్న మోడల్ ప్రైమరీ స్కూల్ లో నా వంతుగా ఈరోజు పిల్లలకు నోట్ బుక్స్,పెన్స్,పెన్సిల్స్ పంపిణీ చేసి,అనంతరం మొక్కలు నాటినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్ యస్.షంషీర్ వలి,లయన్ టి.రామాంజనేయులు,స్కూల్ టీచర్స్ రెడ్డప్ప రెడ్డి,శివరామరాజు, చెన్నకృష్ణ,నాగేంద్ర మణి పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమము




**కడప రూరల్ జులై 15:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు మరియు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారుదేశం కోసం మధ్యవర్తిత్వం పై 10 నుండి 16 వరకు ఒక వారం అవగాహన ప్రచారం లో భాగంగా బ్యాంక్ అధికారులకు, చిట్ఫండ్ ప్రతినిధులకు, ఫైనాన్స్ కంపెనీ వారికి, ఏపీఎస్ఆర్టీసీ అధికారులకు మరియు ప్రజలకు న్యాయ సేవా సదన్ కడప నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వ ప్రాముఖ్యతను తెలియజేశారు. మధ్యవర్తిత్వ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి, ఎక్కువ కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి అన్నారు, జిల్లా వ్యాప్తంగా మధ్యవర్తిత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము సద్వినియోగం చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, చిట్ఫండ్ ప్రతినిధులు, ఫైనాన్స్ కంపెనీ వారు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, కంపెనీ న్యాయవాదులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వసతులు లేని వసతి గృహాలు: చంద్రశేఖర్ యాదవ్



**అనంతపురం జులై 15:-** కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాలో బీసీ,ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళలో కూటమి ప్రభుత్వం సరైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదని,అనేకమంది విద్యార్థులకు ఆహారం సరిగా లేక ఫుడ్ పాయిజన్ బారిన పడుతున్నారని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భగా చంద్రశేఖర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్స్ లో ఫుడ్ నిర్వహణ సరిగాలేదన్నారు. రాష్ట్రంలో సాక్షాత్తు మంత్రి తింటుండగానే వెంట్రుకలు,కీటకాలు వస్తున్న పరిస్థితి నెలకొనిందన్నారు. విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా అందవలసిన కాస్మోటిక్,మెస్ ఛార్జీలని కూటమి ప్రభుత్వం పెంచలేదని దుయ్య బట్టారు.సకాలంలో వాటిని ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తున్నదన్నారు.హాస్టల్ వర్కర్స్ సమస్య అధికంగా ఉన్నదని పేర్కొన్నారు.విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని వర్కర్లను పెంచాలని డిమాండ్ చేసారు. మౌళిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు రిపేరు కూడా చేయించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. కొన్ని హాస్టళ్లలో తలుపులు,కిటికీలు లేకుండా ఉన్నాయన్నారు తద్వారా విషపూరితమైన కీటకాలు,పాములు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మరమ్మత్తుల కోసం ప్రభుత్వం అతి తక్కువ నిధులు విడుదల చేస్తే అవి పెయింట్ కూడా సరిపోవడం లేదని తెలిపారు.గోడపై ఉన్న మెనూ విద్యార్థుల ప్లేట్లలో లేదని మండిపడ్డారు.స్నాక్స్ కూడా సరిగా అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు.విద్యార్థినులకి రక్షణ కూడా లేకుండా పోయిన ఘటన లు ఈ సంవత్సర కాలంలో చూసామన్నారు. శిధిలావస్థ కి చేరుకున్న భవనాలను అద్దెకు తీసుకొని హాస్టళ్లను నిర్వహిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.లేనిపక్షంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మరింతగా ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయి నితిన్,నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ,రాహుల్ రెడ్డి,రఫీ,అశోక్ రాయల్,వాసిమ్ నాయకులు నరేందర్ రెడ్డి, ఇమ్రాన్, జస్వంత్,వంశీ నాయుడు,వేణు, అరవింద్, గౌస్,శేఖర్, బ్రహ్మ,మురళి,ఫయాజ్,శివ, రాజేష్, సూర్య, సాయి, అశోక్, రియాజ్,ఖాజా,వీర, సుమన్ తదితరులు పాల్గొన్నారు

## గండిలో బహిరంగ వేలం పాట

**వేంపల్లి జులై 15:-** గండి క్షేత్రం లో ఏడాది కాలం పాటు పూలు విక్రయించుకునే హక్కు, టోల్గేట్ వసూలు చేసుకునే హక్కులకు సంబంధించి బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామికి పుష్పాలంకరణ ఏర్పాట్లకు సంబంధించి ఈ టెండర్లను బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించినట్లు కార్యా నిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు. అనంతరం పులివెందుల ఆర్డిఓ ఆధ్వర్యంలో శ్రావణమాసాలలో తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి దేవాదాయ సహాయక కమిషనర్ వెంకటసుబ్బయ్య మరియు ఇతర శాఖలతో కలిసి సమావేశం నిర్వహించనున్నారు.

తెలుగు-వెలుగు

బుధవారం,
16 జులై 2025



# వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**• జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య జిల్లా జులై 15:–** ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గుర్రంకొండ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం ఉదయం, గుర్రంకొండ మండలం గుర్రంకొండ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా వంటి అంశాలపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని, తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని, ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, మేటర్నల్ హెల్త్, నియోనేటల్ హెల్త్, అభ ఐడి మ్యాపింగ్, తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పిహెచ్సిలు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. అనంతరం గుర్రంకొండ మండలం అరికెల వారి పల్లి గ్రామానికి సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీ పై హరి గల వారి పల్లి గ్రామాన్ని సందర్శించి గుర్రంకొండ మండల తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు.

# సారాపై అవగాహన సదస్సు



**ఓబులవారిపల్లి జులై 15:–** మండల పరిధిలోని గాదెల పంచాయతీలో నిర్వహించిన సారా పై అవగాహన సదస్సు ఎక్సైంజ్ సీఐ ఆధ్వర్యంలో జరిగినది సదస్సులో గాదెల ఎంపీటీసీ మహిళా సర్పంచ్ స్థానిక ఉపాధ్యాయ రాలు వీఆర్వో శంకరయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు అనంతరం మహిళా సిఐ మాట్లాడుతూ గతంలో ఈప్రాంతంలో ఊట సారా కేసులో పలువురు అరెస్టు కావడం జరిగిందని ప్రస్తుతం ఇక్కడ దొంగసారా ఊట లాంటి ప్రజా ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల గురించి గ్రామసదస్సులో విచారించగ గ్రామంలో అక్రమసారా కార్యకలాపాలు జరగడం లేదని ప్రజలు వ్యక్తం చేశారు చేశారు గ్రామ విలేజ్ రెవిన్యూ అధికారి శంకరయ్య అక్రమ సారా వల్ల కుటుంబ వ్యవస్థ కుంటుపడటమేకాకుండా అనారోగ్యం జీవితాన్నే పాడుచేస్తుందని అందుకే సారకి దూరం అవుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని ప్రజలకు సూచించారు ఎంపీటీసీ నరసింహులు మాట్లాడుతూ కుటుంబపెద్ద ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉండటమేకాకుండా కుటుంబం అభివృద్ధి చెందుతుందని తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు సారా సిఐ తో పాటు ఒక ఎస్ఐ ఒక సారపోలీస్ ఒక మహిళా పోలీస్ కూడ పాల్గొన్నారు

# బిఎల్వోలు వివరాలు పక్కగా నమోదు చేసుకోవాలి


**• విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దు**




**పత్తికొండ జూలై 15:–** బిఎల్వోలు ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేర్పులు మార్పుల విషయాల్లో వివరాలు పక్కగా నమోదు చేసుకోవాలని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ తెలిపారు. మంగళవారం భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి మరియు 142పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్వో ఆదేశాల మేరకు పత్తికొండ నియోజకవర్గం, పత్తికొండ మండలము ఎంపీడీవో సమావేశ భవనంలో రెండో బ్యాచ్ 50 మంది బిఎల్వో లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం జూలై 8 నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఉదయంబు9:30 నుండి సా 6:00 గంటల వరకు 5 బ్యాచ్ లుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో అస్సెస్మెంట్ పరీక్ష నిర్వహించి సంబంధిత బిఎల్వోలకు సర్టిఫికెట్ లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమము ఏఆర్ఓ లు మరియు తహసీల్దార్, డి. హుస్సేన్ సాహెబ్ , డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ ,ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్, సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు హాజరు అయ్యారు.

# యోగివేమన విశ్వవిద్యాలయంలో ఆప్కాస్ ఉద్యోగులకు అందని జీతాలు

**• సమస్యల పరిష్కారానికై వైవియు రిజిస్టర్ పి పద్మాకు ఫిర్యాదు**



**కడప జూలై 15:–** కడప యోగి వేమన విశ్వవిద్యాలయం లో పనిచేసే ఆప్కాస్ ఉద్యోగుల పరిస్థితి దీనమైన స్థితిలో ఉన్నారు. దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల్లో పని చేసే ఆప్కాస్ ఉద్యోగులు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెల జీతాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆప్కాస్ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు అందని పరిస్థితి ఏర్పడింది. యూనివర్సిటీలో ఫైనల్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగులు సకాలంలో బిల్లులు చేయడం లేదన్న ఫిర్యాదులు ఆప్కాస్ ఉద్యోగులు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. మార్చి నుంచి జూన్ వరకు పిఎఫ్. ఈఎస్ఐ. జమ కాకపోవడంతో ఉద్యోగులకు కార్మిక భీమా వైద్యశాలలో వైద్య సేవలు అందని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై మంగళవారం వై వి యు రిజిస్టర్ పి పద్మను ఆప్కాస్ ఉద్యోగులు కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. గతంలో తమకు ప్రతినెల జీతాలు సక్రమంగా అందివని పీఎఫ్ ఈఎస్ఐ జమ అవుతూ వచ్చాయని కానీ మార్చి నెల నుంచి జీతాలు సంబంధించి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన రిజిస్టర్ పద్మ ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులను పిలిచి విచారించారు. నాలుగు నెలలకు సంబంధించిన బిల్లులు తయారుచేసి నా దగ్గరికి తీసుకురావాలని ఉద్యోగులను ఆదేశించారు. ప్రతి నెల జీతాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రిజిస్టర్ పద్మ ఆప్కా స్ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రిజిస్టర్ ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో చంద్ర. అనిల్ కుమార్ రెడ్డి. రాధాకృష్ణ. శ్రీనివాసులు. అనిల్ రామాంజనేయులు రెడ్డి ఖాదర్ పలువురు ఆప్కాస్ ఉద్యోగులు కలిసిన వారిలో ఉన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

**- ఇంటర్ విద్యార్థిని హత్యపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**



**కడప జులై 15:–** కడప జిల్లా గండికోటలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని హత్యకు గురికావడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడు దల చేశారు. ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గండికోటలో దారుణ హత్యకు గురికావడంపై ఆమె విచారం వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తంచేశారు. మహిళలు, బాలికలపై హత్యలకు, హత్యాచారాలకు పాల్పడితే సహించేది లేదని, ఉక్కుపాదంతో అ ణచివేస్తామని స్పష్టంచేశారు. అటువంటి మానవ మృగాళ్లకు అ దే చివరి రోజు అని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హెచ్చరించారు.

# పెద్దవడుగూరు. యాడికి ప్రధాన కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి



**యాడికి, జులై 15:–** యాడికి మండల పరిధిలోని లక్ష్యుంపల్లి వద్దగల కాలువను గత మూడు రోజుల నుండి జరుగుచున్న పనులను శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి పెద్ద వడుగూరు ప్రధాన కాలువ నుండి యాడికి బ్రాంచి కెనాల్ వరకు పూడిక తీత, ముళ్లపొదల తొలిగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చే నీటి కేటాయింపులు సమయానికి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పూడిక తీత ద్వారా పెద్ద వడుగూరు కాలువ నుండి క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్, రాయల చెరువు, యాడికి మండలంలోని వ్యవసాయ ఆధారిత భూగర్భ జలాలు పెరుగుతాయి. ఈ పనులను జె.సి అష్మిత్ రెడ్డి సొంత నిధులతో వచ్చే నీటి కేటాయింపుల సమయానికి పనులు పూర్తి చేయాలని సంకల్పంతో ముందుగానే పనులను మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు, యాడికి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశాని బాయ్ కట్ చేసిన ఎంపిటిసిలు




**బొమ్మనహాళ్ జులై 15:–** మండల పరిధిలోని, మంగళవారం జరగాల్సిన, మండల సర్వసభ్య సమావేశం,ఎంపీటీసీలు అందరూ కలిసి బాయ్ కట్ చేశారు,ఈ సందర్భంగా,వైస్ ఎంపీపీ కొట్టాలపల్లి రమేష్,మాట్లాడుతూ, మండలంలో ఉన్న 16 మంది ఎంపీటీసీలకు,21 నెలలుగా, గౌరవేతనం,మంజూరు చెయ్యకపోవడం,ఎంతవరకు సమంజసం అని,మండల ఆధికారులపై, వాగ్వాదానికి దిగారు, మాకు రావలసిన బకాయి,గౌరవ వేతనాలు,మంజూరు చేసినప్పుడే ఈ యొక్క సర్వసభ్య సమావేశానికి,హాజరవుతామని,బాయ్ కట్ చేస్తూ,ఎంపీడీవో కార్యాలయం నుండి,బయటికి వెళ్లిపోయారు,ఎంపీడీవోను ఈ విషయంపై,వివరణ కోరగా కోరం లేనందువల్ల,ఈ యొక్క సర్వసభ్య సమావేశాన్ని బుధవారం రోజుకు వాయిదా వేస్తున్నట్లు,విలేకరుల సమావేశంలో తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు,

# సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం: నాయకులు బిజీ, బిజీ

**బొమ్మనహల్ జులై 15:–** మండల పరిధిలోని,అన్ని గ్రామాలలో,మండల,నాయకులు, కార్యకర్తలు,అభిమాన నాయకులు, అందరూ కలసి,ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, రాయదుర్గం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్,కాలవ శ్రీనివాసులు,ఆదేశాల మేరకు,బొమ్మనహల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో,సుపరిపాలనకు–తొలి అడుగు,కార్యక్రమాన్ని,పెద్ద ఎత్తున నాయకులు,అందరూ కలసి నిర్వహించారు,అదేవిదంగా ప్రతి, ఇంటింటికీ తిరుగుతూ,ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, సాధ్యమైనంత మేరకు, అధికారులతో మాట్లాడి,సమస్యను పరిష్కారం చేయించడానికి, ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ, మరియు కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల,గురించి, ఇంటింటికీ తిరిగి,ప్రజలకు కరపత్రాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో,మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు యువకులు,అభిమాన కార్యకర్తలు, మహిళలు,పాల్గొన్నారు,




# బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం నేరం



**పులివెందుల జులై 15:–** కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పులివెందుల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సూచనలతో పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ఐ మరియు సిబ్బంది లతో కలసి పులివెందుల టౌన్ నందు బహిరంగ ప్రదేశాలలో ధూమపానము మరియు గుట్కా, కైని సేవించు వారిని 30 మందిని గుర్తించి వారి మీద కేసు నమోదు చేసి జరిమానాలు విధించడం అయినది. మరియు గంజాయి సేవించు వారిని అమ్మే వారు గురించి సమాచారము సేకరించడమైనది.


# రామస్వామి గుడి వీధిలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం..



**యాడికి, జూలై 15:–** యాడికి మండలంలో "సుపరిపాలనలో తొలి అడుగు" లో భాగంగా మన ప్రియతమ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి పట్టణ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి అలాగే ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి మరియు మన గౌరవ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఆయన పడుతున్న శ్రమ గురించి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమం లో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, జేసీ అభిమానులు విశ్వనాథ్, టీడీపీ నాయకులు రామచంద్ర, సుభహాన్, బద్దల రాముడు,గుండా నారాయణ స్వామి,కూన వెంకట స్వామి, నంద్యాల రంగ స్వామి, వంకం రాజు, ఎల్లపు రమణ పామిశెట్టి గోపి, పాల భూసి,పూలతోట రవి,అన్నం శీనా,రాజు, కరీం,సెల్ పాయింట్ చాంద్ భాషా, ఫైబర్ చందు,తిరుమలేష్, యువరాజ్, వీరేష్, నారాయణస్వామి, కాశెట్టి శీనా అజయ్, చాంద్ భాషా పాల్గొనడం జరిగింది

# బిసి రిజర్వేషన్లు...స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై




మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

---

# స్త్రీ జనోద్ధరణ పోరాట యోధురాలు

## - నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి



**కాకినాడ,జూలై15:** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తులో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాఠవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్ల అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

---

# పంచాయితీ ఎన్నికలపై బిఆర్ఎస్ నజర్

### • మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ సమాలోచనలు

**మహబూబ్‌నగర్,జూలై15:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీ-సీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని సాగనున్నారు. ఇష్టపికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.



---



# రైళ్లలో భద్రత ఎండమావేనా?

భారతీయ రైల్వే దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అని చెప్పవచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటైన భారతీయ రైల్వే కశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు మొత్తం 1,32,310 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దేశవ్యాప్తంగా 8,000కు పైగా రైల్వేస్టేషన్లు కలిగి ఉన్న మన రైల్వే వ్యవస్థ ద్వారా ప్రతి రోజూ సగటున 2.4 కోట్ల మంది ప్రయాణిస్తున్నారు. ఇంత పెద్ద వ్యవస్థ అయిన భారతీయ రైల్వే ఇటీవలి కాలంలో సాంకేతికంగా కొత్తపుంతలు తొక్కుతోంది. దేశంలోని వందలాది రైల్వేస్టేషన్లను విమానాశ్రయాల తరహాలో అభివృద్ధి చేయడంతోపాటు వందే భారత్ లాంటి హైస్పీడ్ రైళ్లను కూడా ప్రవేశపెడుతోంది. మరోవైపు ప్రమాదాల నివారణ కోసం కవచ్ వ్యవస్థను అన్ని రైళ్లలోనూ ప్రవేశపెడుతోంది. ఇదంతా చెప్పుకోవడానికి బాగానే ఉంది కానీ ప్రయాణికులు, రైళ్ల భద్రతను మాత్రం ఇటీవలి కాలంలో గాలికి వదిలేసినట్లు కనిపిస్తోంది. గతంలో రైల్వేకు ప్రత్యేకంగా ఒక బడ్జెట్, పూర్థిస్థాయి కేబినెట్ మంత్రి ఉండేవారు. హెూం, ఆర్థిక మంత్రిత్వ శాఖల తర్వాత రైల్వే శాఖకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. అయితే మోడీ హయాంలో అంతా మారిపోయింది. రైల్వే బడ్జెట్‌ను కేంద్ర సాధారణ బడ్జెట్‌లో భాగం చేసేశారు. అలాగే పూర్తిస్థాయి మంత్రి కూడా లేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం రైల్వే శాఖ వ్యవహారాలు చూస్తున్న అశ్వినీ వైష్ణవ్‌కు ఆ శాఖతోపాటు ఐటి వ్యవహారాలు కూడా అప్పగించారు. ఫలితంగా ఆయన రైల్వే వ్యవహారాలపైన పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారు. ఫలితంగా లక్షలాది మంది ఉద్యోగులుండే రైల్వే శాఖలో ఒక విధమైన నిర్లక్ష ధోరణి క్రమంగా వ్యాపిస్తోంది. నిత్యం ఎక్కడో ఒక చోట రైలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అనేక సందర్భాల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం భారీగానే ఉంటోంది. ఇందుకు తాజాగా జరిగిన రెండు ప్రమాదాలే నిదర్శనం. ఆదివారం నాడు తమిళనాడులోని తిరువళ్లూర్ రైల్వే స్టేషన్ వద్ద డీజిల్ లోడుతో వెళుతున్న గూడ్సు రైలు పట్టాలు తప్పడంతో వ్యాగన్లలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి భారీగా ఆస్తి నష్ట సంభవించింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు కానీ కోట్లాది రూపాయల డీజిల్ అగ్నికి ఆహుతి అయింది. సోమవారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో జరిగిన ప్రమాదం అందర్నీ విస్తుపోయేలా చేసింది. లూప్‌లైన్‌లో ఆగి ఉన్న రాయలసీమ, షిర్డీ రైళ్ల బోగీల్లో ఒక్కసారి ఉవ్వెత్తున మంటలు ఎగసిపడి బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు కానీ ఈ ఘటన జనాన్ని భయభ్రాంతులకు గురిచేసింది. ఖాళీగా ఉన్న రైలు బోగీల్లో మంటలు ఎలా చెలరేగాయి? ఇది సాంకేతిక లోపమా లేక ఆకతాయిలు ఎవరైనా చేసిన పనా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ముంబైలో లోకల్ రైళ్లనుంచి జారిపడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రద్దీ సమయంలో వేలాడుతూ ప్రయాణిస్తున్న వారిని ఎదురుగా వస్తున్న మరో లోకల్ రైలు ప్రయాణికులు తగలడంతో ఎనిమిది మంది జారిపడగా నలుగురు విగత జీవులుగా మిగిలారు. ఈ ఘటన తర్వాత ముంబైలో అన్ని లోకల్ రైళ్లకు తలుపులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఏదిఏమయినా ఈ ప్రమాదాలు అన్నీ రైల్వేలో భద్రతా వైఫల్యానికి అద్దం పడుతున్నాయి. మరోవైపు ఇటీవలి కాలంలో రైళ్లలో దోపిడీలతోపాటుగా అత్యాచారాలు కూడా జరిగిపోతున్నాయి. ఖాళీగా ఉన్న రైలు బోగీలో సామూహిక అత్యాచారానికి పాల్పడి ఆ తర్వాత ఆ మహిళను కిందికి తోసేయడంతో రెండు కాళ్లూ కోల్పోయిన ఘటన వారం రోజుల క్రితం హర్యానాలోని పానిపట్‌లో చోటుచేసుకుంది.

# రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా హెచ్ సురేష్

- ఘనంగా పాస్టర్ వేల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం
- పాస్టర్లు కు నిత్యావసర సరుకుల పంపిణీ




**అనంతపురం జులై 15:-** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజ్ ఆదేశాలమేరకు మంగళవారం రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ ఇంటి దగ్గర ఇంటి దగ్గర దేవునికి మహిమ కరముగా జరిగిన సేవకుల ఆత్మీయ సదస్సుకు మరియు నూతనముగా అసోసియేషన్ కమిటి ని నియమించడం జరిగింది ఈ నూతన కమిటీని నియమించటానికి అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాస్టర్ మార్క్ మరియు జిల్లా మెంబర్ జాషువ పాల్గొని నూతన కమిటీని నియమించారు నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ వరప్రసాద్,పాస్టర్ బసవరాజు,పాస్టర్ విరేష్,పాస్టర్ జాషువా,పాస్టర్, విజయ్ కుమార్ హీరేహాల్, కమిటి అధ్యక్షులుగా వెంకటాంపల్లి సురేష్,ఉపాధ్యక్షులు కేంచనపల్లి మోషే, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరికృష్ణ, సెక్రెటరీ గా పి సతీష్ దానియేలు, జాయింట్ సెక్రటరీ జాన్సన్, ట్రాజరర్ గా జాన్ పాల్, జాయింట్ ట్రజరర్ కల్గొడ్ మనోజ్, మెంబెర్స్ గా రంగాచెడు మోషే,మురుడి సురేష్, ఏరగుంట కృప, బొమ్మనహాళ్ పాల్, మండలాల కన్వీనర్లు గా రాయదుర్గం టౌన్ కన్వీనర్ గలగల రమేష్,రాయదుర్గం రూరల్ కన్వీనర్గా విక్రమ్, గుమ్మాగట్ట మండల కన్వీనర్ గా సవరప్పా,కనేకల్ మండల కన్వీనర్ గా కృపావరం , బొమ్మనహాళ్ మండల కన్వీనర్ జయరామ్, డి హిరేహాల్ మండల కన్వీనర్ గా ప్రసాద ఈ కార్యక్రమములో ఇంకా అనేకులు పాల్గొన్నారు

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

- జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల
- హిమాన్ను శుక్ల, సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ

**విజయవాడ, జులై 15:-** వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్ను శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు. Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code: 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలో నూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్ను శుక్ల తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని హిమాన్ను శుక్ల ఆ ప్రకటనలో కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

- సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ
- రాష్ట్రానికి అమరావతి రాజధాని అయితే క్రీడలకు రాజధానిగా కర్నూలు ఎదుగుతుంది
- జిల్లా స్థాయి అత్యా పాత్య ఎంపిక పోటీలలో సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ









**కర్నూలు స్పోర్ట్స్, జులై 15:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఎందుకంటే క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఆటియా పాటియా ఎంపిక పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని అయితే కర్నూల్ నగరం మాత్రం క్రీడలకు రాజధానిగా ఎదుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూల్ నగరంలో క్రీడలకు ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని చెప్పారు. ఈ పోటీలలో జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆ పోటీల్లో కర్నూలు జట్టు విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ దేహదారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక బలం పెరగడంతో పాటు బ్రీతింగ్ అధికంగా తీసుకోవడం వల్ల మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందని వివరించారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించాలంటే ముఖ్యంగా పోషక ఆహారం తీసుకోవాలని, బి కాంప్లెక్స్ టాబ్లెట్లు, పండ్లు ,ఆకుకూరలు తినడం వల్ల క్యాన్సర్ లాంటి జబ్బులు రాకుండా ఉంటాయని చెప్పారు. అలాగే క్రీడల్లో పాల్గొనడం వల్ల ఊబకాయం, బీపీ, షుగర్ వంటి జీవనశైలికి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులు కూడా రావని తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించాలంటే వారికి ఏకాగ్రత అవసరమని దీనివల్ల వారు చదువులో కూడా రాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. గతంలో తమ పిల్లలు క్రీడల్లో పాల్గొంటే చదువులో వెనుక బడిపోతారన్న అపోహ తల్లిదండ్రుల్లో ఉండేదని కానీ ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు మ్యూజిక్, క్రీడలు వంటి వాటిలో సాధన చేసిన వారు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో మొదటి స్థానంలో పెండేకంటి ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెండవ స్థానంలో ఓర్వకల్లు ఏపీ మోడల్ స్కూల్ ,మూడవ స్థానంలో కేశవరెడ్డి స్కూల్ నిలువగా, బాలికల విభాగంలో ఓర్వకల్లు కస్తూర్బా గాంధీ విద్యాలయం, రెండవ స్థానంలో మంత్రాలయం కస్తూర్బా గాంధీ విద్యాలయం ,మూడవ స్థానంలో తుగ్గలి కస్తూర్బా గాంధీ విద్యాలయం నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటియా పాటియా సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కంబలూరు గ్రామం నుండి ముస్లింలు హజ్ యాత్ర ప్రయాణం

**రుద్రవరం, జులై 15:** మండలంలోని చిన్న కంబలూరు గ్రామం నుండి ముస్లిం సహోదరుడు బోడెడు సాబు గారినన్నేసా సతీమణి మరి కొంతమంది హజ్ యాత్ర ప్రయాణమై వెళుతున్న వారికి ఏపీ దళిత సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె పోగు నరసింహులు, ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షుడు కొమ్ము నారాయణ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం ప్రకారం ప్రతి ముస్లిం నిర్వహించాల్సిన ఐదు బాధ్యతల్లో హజ్ యాత్ర ఒకటి. కల్మ రోజా, నమాజ్, బకాత్ అనేవి మిగతా నాలుగు బాధ్యతలు. ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలని ఆచరించే ముస్లిం మత విశ్వాసం కనుక ప్రయాణంలో అల్లా వారికి తోడుగా ఉండాలని ఆత్మీయతతో సన్మానించి హజ్ యాత్రకు పంపించామని వారుతెలిపారు.



## కేసుల పరిష్కారంలో న్యాయవాదులదే కీలక పాత్ర

**ఆళ్లగడ్డ జులై 15:** భవిష్యత్తులో కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వ న్యాయవాదులదే కీలక పాత్ర అని సీనియర్ మరియు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్ శైలజ, పి భాస్కర్ లు అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వం మీద న్యాయవాదులకు శిక్షణ ఇచ్చారు. వ్యాజ్యం ద్వారా కంటే మధ్యవర్తిత్వం ద్వారానే ఎక్కువ సంతృప్తి లభిస్తుంది అన్నారు. మధ్యవర్తిత్వం నిర్వహించడంపై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, ఏ జి పి బాల గురివి రెడ్డి, ఏ పి పి శివప్రసాదరావు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తండ్రి స్థానంలో కుమార్తెను సన్మానించిన ఎంపీ నాగరాజు





**కర్నూలు ప్రతినిధి, జులై 15:** విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, విద్యార్థులు తమ పాఠశాల, సమాజంలో నాయకులుగా ఎదగడానికి ఈ లక్షణాలు ఎంతో అవసరపడతాయని ఎంపీ నాగరాజు అభిప్రాయపడ్డారు. కర్నూలులో అరుదైన సంఘటన చోటు చేసుకుంది.. నగరంలోని ఓ (బాష్యం) ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన పట్టాభిషేక మహోత్సవానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు తండ్రి స్థానంలో కుమార్తెను సన్మానించారు. విద్యార్థులకు ఎన్నికల పై అవగాహన కలిపించేందుకు పాఠశాలలోని అన్ని తరగతు లకు ఎస్.పీ.ఎల్ , ఏ.ఎస్. పి.ఎల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లితండ్రుల సమక్షంలో పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు.9వ తరగతి చదువుతున్న ఎంపీ నాగరాజు కుమార్తె రిషిత ఎస్.పి.ఎల్ ఎన్నికలో విజయం సాధించడంతో తండ్రి స్థానంలో కార్యక్రమానికి హాజరైన ఆయన కుమార్తెను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్, ప్రైమరి ప్రిన్సిపల్ మాధవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నీటితేమతో పోరాడేందుకు సిహెచ్ డి టర్బోజల్ సాంకేతికతకే సాధ్యం

**- ఎస్.డబ్ల్యూ సిమెంట్ కంపెనీ చీఫ్ మార్కెటింగ్ అధికారి నీలేష్ సర్వేకర్ వెల్లడి**

**కర్నూలు ప్రతినిధి, జులై 15:** దేశంలో తొలిసారిగా తేమతో పోరాడే సిమెంట్ సిహెచ్డి వాటర్ గార్డును జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్ ఆవిష్కరించిందని ఆ సంస్థ చీఫ్ మార్కెటింగ్ అధికారి నీలేష్ సర్వేకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దక్షిణాది గృహాల్లో ఎక్కువగా కనిపించే అధిక తేమకు సంబంధించి సవాళ్లను ఎదుర్కొన గలిగేలా ఈ విప్లవా త్మకమైన సూపర్ ప్రీమియం, వాటర్ రెపె లెంట్ సిమెంటు రూపొందించినట్లు చెప్పారు. దక్షిణాది తీరా ప్రాంతపు తేమ, ఉష్ణ మండల రుతుపవనాలు, గాలిలో ఉప్పు శాతం ఉండటం అంటే వాతా వరణం వల్ల కాంక్రీట్ దెబ్బతినడం, రీ బార్లు తుప్పు పట్టడం, తేమ జొరబడటం వంటి సవాళ్లు ఎదురవు తుంటాయి. సిహెచ్ డి వాటర్ గార్డ్ ఈ సవాళ్లను దీటుగా ఎదుర్కొంటుందని చెప్పారు. తద్వారా ప్రాంతీయంగా ఇండివిడ్యువల్ హోమ్ బిల్డర్లకు (ఐ హెచ్ జీలు), కాంట్రాక్టర్లకు, ఇంజ నీర్లకు సరైన ఎంపికగా నిలుస్తుం దని నీలేష్ సెర్వేకర్ తెలిపారు. టర్బో జెల్ వినియోగం వల్ల పాలిమర్లతో కూడుకున్న హైడ్రేషన్ మెట్రిక్స్ అనేది పటిష్టతను అందిస్తుందని వారు వెల్లడించారు.

## రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావు సస్పెండ్

**రుద్రవరం, జులై 15:** రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావును ఉన్నతాధి కారులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లా డుతూ గ్రామ పంచాయతీ సంబంధించిన నిధులు దుర్విని యోగము తదితర అభియోగాలపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన స్థానంలో రుద్రవరం మూడవ సచివాలయం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి కి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి రికార్డులు అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

తెలుగు-వెలుగు



# అందుకే పుకార్లను నమ్మరాదు : నిధి అగర్వాల్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఈ క్రమంలో, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోషన్లలో పాల్గొంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమా షూటింగ్ చాలా టైమ్ తీసుకుందని కొందరు అంటున్నారని... పవన్ కల్యాణ్ పాలిటిక్స్ లో ఉంటూనే సినిమాకు చాలా సమయాన్ని కేటాయించారని చెప్పింది. ఆయన ఎంతో కష్టపడ్డారని తెలిపింది. మూవీకి అంత సీన్ లేదని, అందుకే లేట్ అవుతోందని కామెంట్స్ వచ్చాయని... ట్రైలర్ వచ్చాక వాటికి చెక్ పడిందని నిధి వ్యాఖ్యానించింది. సినిమా అద్భుతంగా ఉందనే కామెంట్లు ఇప్పుడు వస్తున్నాయని... అందుకే పుకార్లను నమ్మరాదని చెప్పింది. మరోవైపు ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఈ నెల 20న వైజాగ్ లో నిర్వహించనున్నారు.




# జూనియర్ ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాపై కీలక అప్డేట్ ఇచ్చిన నాగవంశీ

ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో ఓ పౌరాణిక చిత్రం రానున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఈ సినిమాను భారీ రేంజ్ లో నిర్మించబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి నాగవంశీ కీలక అప్డేట్ ఇచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ ను రాముడిగా, కృష్ణుడిగా చూసిన తనకు జూనియర్ ఎన్టీఆర్ ను దేవుడుగా చూపిస్తున్నాననే ఆనందం ఉందని నాగవంశీ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వెంకటేశ్, త్రివిక్రమ్ సినిమా ఆగస్ట్ నుంచి ప్రారంభమవుతుందని... వచ్చే ఏడాది మధ్యలో తారక్ తో సినిమాను ప్రారంభిస్తామని తెలిపారు. విజయ్ దేవరకొండ ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని నాగవంశీ అన్నారు. ఆయనను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ సినిమా 'వార్ 2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా గురించి నాగవంశీ మాట్లాడుతూ... ఈ చిత్రంలో తారక్ పరిచయ సన్నివేశం సినిమాకే హైలైట్ గా ఉంటుందని చెప్పారు. తారక్, హృతిక్ ల మధ్య ఫైటింగ్ సీన్ అద్భుతంగా ఉంటుందని... ఆ ఒక్క సీన్ చూసే తాను ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది వదంతులు మాత్రమేనని... ఇద్దరికీ సమానమైన నిడివి ఉందని చెప్పారు

# రాజాసాబ్ ఎంట్రీ కోసం అదిరిపోయే ప్లాన్!

ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమాపై మొదట్లో అంతగా అంచనాలు లేకపోయినా, ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇటీవల వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రభాస్ నయా లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మాస్, కామెడీ, హారర్ కలయికలో దర్శకుడు మారుతి తీస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పై ఇప్పుడు భారీ బజ్ ఏర్పడింది. ఇప్పటికే ప్రభాస్ కెరీర్‌లో వరుసగా భారీ పాన్ ఇండియా సినిమాలు ఉండగా, వీటన్నిటికీ భిన్నంగా 'ది రాజాసాబ్' డిఫరెంట్ హారర్ సినిమా కావడం విశేషం. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా కనిపించనున్నారు. థమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్‌పై ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశం సినిమాకు ముఖ్యమైన భాగమని సమాచారం. త్వరలోనే ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్ కోసం ప్రత్యేకంగా ఒక పాటను కూడా షూట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటకు థమన్ ఓ అదిరిపోయే ట్యూన్ ఇచ్చాడట. అయితే, ఈ ఇంట్రడక్షన్ పాటలో ఓ హీరోయిన్ కూడా కనిపించనుందని టాక్. అంతా ఊహిస్తున్నట్లుగా కరీనా కపూర్, అలియా భట్‌లు మాత్రం ఈ పాటలో లేరట. మరి ఆ హీరోయిన్ ఎవరు? అనేది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంచారు. ఈ సీక్రెట్ బయటపడ్డాక సినిమాపై మరింత హైప్ ఏర్పడే అవకాశం ఉంది. దర్శకుడు మారుతి ప్రస్తుతం పూర్తిగా సినిమా మీదే ఫోకస్ పెట్టి, త్వరగా షూటింగ్ పూర్తి చేసి డిసెంబర్ 5న రిలీజ్ చేయాలని చూస్తున్నాడు. ఆల్రెడీ వాయిదాలు వచ్చిన నేపథ్యంలో ఈసారి జాప్యం లేకుండా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. విజువల్స్, కామెడీ, సాంగ్స్‌తో కలిపి ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, 'ది రాజాసాబ్' మొదటి సమయంలో అంచనాలు తక్కువగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీగా మారిపోయింది. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్, కొత్త పాట వివరాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఒకవేళ ఈ సినిమా హిట్ అయితే.. సీక్వెల్ కూడా లైన్ లోకి వస్తుందని ముందే ఓ హింట్ అయితే ఇచ్చారు.



# బంగారు వర్ణంలో మెరుస్తున్న జాన్వీ

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్ చాలా తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. తల్లి పేరు, తండ్రి బ్రాండ్ ఇమేజ్‌ను వినియోగించుకోకుండానే సినిమా ఆఫర్లు దక్కించుకునే స్థాయికి ఎదిగింది. బాలీవుడ్‌లో ఈమె చేసిన మొదటి సినిమా నుంచి మొన్న వచ్చిన హెూమ్బౌండ్ సినిమా వరకు నిరాశనే మిగిల్చాయి. కొన్ని సినిమాలు నటిగా గుర్తింపు తెచ్చి పెట్టినప్పటికీ ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకోలేక పోయాయి. దాంతో ఈ అమ్మడు బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమె చేసిన దేవర సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దేవర విజయంతో టాలీవుడ్‌లో వరుస ఆఫర్లను ఈ అమ్మడు సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే రామ్ చరణ్ తో కలిసి బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో తెలుగు సినిమాకు కమిట్ అయిన జాన్వీ వచ్చే ఏడాదిలో ఆ సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో వరుస ఆఫర్లు వస్తున్నా ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మాత్రం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సందడి చేసేందుకు గాను రెడీ అవుతోంది. త్వరలో జాన్వీ కపూర్ 'సన్నీ సంస్కారీ కి తులసి కుమారి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో తులసి కుమారి పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతుంది. ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. మొన్నటి వరకు సెప్టెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేస్తామంటూ చెబుతూ వచ్చిన మేకర్స్ ఇప్పుడు కొత్త డేట్‌ను అక్టోబర్‌కి మార్చారు. అక్టోబర్ 2, 2025న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. కొత్త విడుదల తేదీని ప్రకటించేందుకు గాను మేకర్స్ జాన్వీ కపూర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో తులసి కుమారిగా జాన్వీ కపూర్‌ను చూడవచ్చు. చీర కట్టులో జాన్వీ కపూర్ నడుము అందం చూపిస్తూ కవ్విస్తుంది. బంగారు వర్ణపు బ్యాగ్ గ్రౌండ్‌తో పాటు, అదే కలర్ చీర, బ్లౌజ్ ధరించిన జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు.




# 18న ఫస్ట్ సింగిల్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో రిఫ్రెషింగ్ అవతార్‌లో కనిపించనున్నాడు. ఇందులో అతను సినిమా అభిమానిగా అలరించనున్నాడు. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన నెల రోజుల షెడ్యూల్ జరుగుతోంది. వివేక్,-మెర్విన్ ద్వయం స్వరపరిచిన మ్యూజిక్ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న విడుదలవుతుంది. ట్రాక్ కోసం ప్రమోషనల్ పోస్టర్‌లో రామ్ ఉత్సాహంగా తెరచాపతో నాటు పడవపై ప్రయాణిస్తున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు.



# మంచి సందేశాన్నిచ్చే చిత్రం

తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'.( ఈ చిత్ర తొలి టికెట్ లాంచ్ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ మంచి కంటెంట్ ఉన్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని (%ఖబ౹అవఅషెవ శ్రీశీజవ టఱశ్రీఎ%)కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకుడు బాబ్జి మాట్లాడుతూ "పోలీస్ వారి హెచ్చరిక చిత్రం ఇతర సినిమాల కంటే కాస్త భిన్నంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నెగటివ్ క్యారెక్టర్ల మధ్య మంచి సన్నివేశాలు ఉండబోతున్నాయి. వారి మధ్య ప్రేమ, పాటలు ఉండబోతున్నాయి. ఒక మంచి సందేశాన్ని ఈ చి త్రంతో ప్రేక్షకులకు తెలుపబోతున్నాము"అని అన్నారు.

